# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

*[Part II—Proceedings other than Questions and Answers]*

## OFFICIAL REPORT.

---

*Thirtyfirst day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly.*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

*Wednesday, the 26th February, 1958.*

The House met at Three of the Clock.

*[Mr. Speaker in the Chair]*

## QUESTIONS AND ANSWERS.

(See Part I)

మిస్టర్ స్పీకర్:—శ్రీ జి. ఎల్లమందారెడ్డిగారు ఒక Adjournment motion ఒక Deputy Superintendent of police ఒక labour leaderను కొట్టారని తెచ్చారు. వారి మీద పై అధికార్లకు Complaint చేసికోవచ్చు. దానివల్ల అశాంతి పెరిగిందని ఇక్కడ చెప్పి లాభంలేదు. వారిపై అధికార్లకు చెప్పి ప్రభుత్వం వరకుతెచ్చి అదినిజమైతే అదికంగా తగు చర్య తీసుకోవలసిందే కాని ఒక వ్యక్తికి, ఒక Officer ఏదో అక్రమం చేశాడని అందుకు యీ House adjourn చేయాలని అడగడం తప్పు కనుక నేను అది కొట్టి వేస్తున్నాను. ఇప్పుడు 4 గంటలైంది. గౌరవనీయు ఆర్థిక మంత్రిగారు తమ budget ను ప్రవేశ పెడతారు.

### *Presentation of Budget for the year 1958-59.*

ఆర్థిక మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి :—అధ్యక్షా, 1958—59 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్టును శాసన సభకు సమర్పించుచున్నాను. బడ్జెట్టును నివేదించుచూ, ప్రసంగించడమనేది నాకు ఇది ఎనిమిదవ సారి. ఇది వరలో సంయుక్త మద్రాసు రాష్ట్ర శాసన సభకు నాల్గు సార్లు బడ్జెట్టును నివేదించాను. కర్నూలులో ఆంధ్రరాష్ట్ర శాసన సభకు రెండు సార్లు సమర్పించాను. మరి ఇక్కడ ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో కూడా ఇది రెండవ సారి. తొలిసారిగా, ఒం ప్రథమంగా మద్రాసు శాసన సభకుబడ్జెట్టును నివేదించిన ఆనాటి రోజులు గుర్తుకు వచ్చి నాకు ఎంతో సంతోషంగా ఉన్నది. స్వరాజ్యం సిద్ధించి నప్పటినుంచీ అన్ని రంగాల్లో అభివృద్ధి వేగంగా సాగిపోతున్నది. అప్పటి మద్రాసు రాష్ట్రం, దానినుంచి విడివడిన జిల్లాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నవి. మనము సాధిస్తున్న ఈ విజయములు ఏమంత స్వల్పములు కావు. ముందుముందు అభ్యుదయ వేగం మరింత మరింత హెచ్చుతుందని ఆశించుదాము.

## *Presentation of Budget for the year 1958-59.*

1957వ సంవత్సరం ఎన్నో విధముల ముఖ్యమైన సంవత్సరం. మన ప్రథమ స్వాతంత్ర సంగ్రామ శత వార్షికోత్సవాన్ని 1957లో జరుపు కొనియుంటిమి. శతాబ్దము పూర్వము పరాయి ప్రభుత్వముపై విప్లవ ధ్వజమెత్తిన ఆ సాహస శౌర్యవంతులందరకూ, స్త్రీ పురుషులకు నమో వాక్యము లర్పించినాము. 1857 నాటి స్వప్నం 1947 లో సత్యమైనది. ఈ స్వరాజ్య సిద్ధియొక్క దశాబ్ది ఉత్సవములనూ 1957 లో జరుపుకొంటిమి పదేళ్ళలో మనము చేసిన కృషిని, మన ఆశయములను సమీక్ష చేసుకొంటిమి. రెండవ దశాబ్దిలో మరింత వేగముతో పురోగమించవలెనని కృతనిశ్చయుల మైతిమి. మరి, అటు జాతీయ ఉత్సవములతో పాటు, ఆంధ్ర ప్రదేశ్ ప్రథమ వార్షికోత్సవము జరుపు కొంటిమి. రాష్ట్ర పునర్నిర్మాణము, సమీకరణ వలన ఆదిలో కలిగిన సమస్యలు చాల వరకు సమసి పోయి నందుకు సంతృప్తి చెందితిమి.

ఈ విధముగా రాజకీయ స్వాతంత్ర్యం కోసం, ఆర్థిక విముక్తికోసం మన దేశము సాగించిన అ ద్వితీయ మహోద్యమ చరిత్రలో 1957వ సంవత్సరం చాల ముఖ్యమైన ఘట్టము.

అటు విశ్వరంగమున కూడా ఈ సంవత్సరము విశిష్టమైనది, ఈ సంవత్సరములోనే తొలిసారిగా మానవుడు కృత్రిమ చంద్రుని సృష్టించి, ప్రకృతి సృష్టికి ప్రతిసృష్టిచేసి, గగన మార్గమున వదిలినాడు. భూమిమీద ఘరుగుజ్జు మానవుడు దేవతలు సంచారిసా రని చెప్పే ఆకాశ సీమలలో అడుగు పెట్టనున్నాడు. ప్రకృతి రహస్యములనేకములను విజ్ఞాన శాస్త్రము బహిర్గతము చేయుచున్నది. ఇది వరకు అగమ్యగోచ రములుగా వున్న విషయాలెన్నియో ఇప్పుడుస్పష్ట మగుచున్నవి. జ్ఞానమునకు, వివేకమునుకు పుట్టిల్లుగా పేరుపొందిన భారత దేశము ఈ వైజ్ఞానిక రంగమున కూడ తన విశిష్టతను అనతి కాలములో నిరూపించు కొన గలదని ఆశిస్తున్నాను.

గగన మార్గమునుంచి మరల నేల మీదికి దిగివద్దాము. గత సంవత్సరం బడ్జెటు ప్రసంగము చేసినప్పుడు, ఆ నాడు నే గీసిన చిత్రపటం, మన ఆర్థిక పరిస్థితులకు సంబంధించినంతవరకూ, అంత ఆశాజనకంగాలేదు. అప్పట్లో కుంచెకు ఎక్కువగా చీకటే చుట్టుకొన్నది. వెలుగు తగిలి లేదు. కాని ఇప్పుడు ఈసారి ఆ చీకటి మబ్బు తొలగిపోయినది. నాకెక్కువ ఉత్సాహముగా ఉన్నది. మిగులు బడ్జెట్టును సమర్పించడమనేది సంతోషముగాదా మరి, అందులోనూ, ఆంధ్రరాష్ట్రం అవతరించి నప్పటినుంచి మనది తరుగు బడ్జెటుల ముఖారిరాగము. తొలిసారిగా, ఈ సంవత్సరమే మిగులు బడ్జెటును ప్రకటించే నా ఆశా స్ఫురిత ప్రసంగాన్ని వింటున్నారు. ముఖారిలోంచి ఆనంద భైరవిలోకి వస్తున్నాము.

మొత్తంమీద పన్నుల విషయంలో మనకృషి బాగానే ఉన్నది. మనం ఇబ్బందుల లోంచి బైటపడ టానికి కొంతవరకు ఆర్థిక విచారణ సంఘపు 'ఫైనాన్సు కమిషన్' సిఫార్సులుకూడా సహాయ పడినవి. కాని మన లావా దేవీల 'వేజ్ అండ్ మీన్స్' వ్యవహారం మాత్రం ఇంకా కుదుట బడలేదు.

ఋణాల ద్వారాగాని లేక పొదుపు ఉద్యమంద్వారాగాని చెప్పకోదగినంత మొత్తాలను మనం సేకరించ గలిగితే చాలు, మనకు ఇక ఆందోళన అనేది వుండదు. ఐతే, మన ప్రణాళిక చివరి రెండు సంవత్సరాల్లో మళ్ళీ మనకు కొన్ని ఇబ్బందులు ఏర్పడవచ్చును. కాబట్టి మనం ఈ తాత్కాలిక మిగులు బడ్జెట్టుతో తృప్తి చెంది అజాగరూకతతో వుండవలదని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. సమీప భవిష్యత్తు లోని మన

అవసరాలకు తగి సర్దుబాట్లను సరుకూర్చు కొనేందుకుగాను అప్రమత్తంగా, వేకువగా వుండమని విజ్ఞప్తి చేస్తున్నాను. మన ఇబ్బందులను అర్థం చేసుకొని రాజ్యాంగపు 275 (1)వ సూత్రం క్రింద ఈ ఐదేళ్ళ కాలంలో ఏడాదికి రూ 4 కోట్లను సహాయ గ్రాంటుగా మనకివ్వ వలశిందిగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారస చేసినందుకుగాను ఆర్థికవిచారణ సంఘపు 'ఫైనాన్స్ కమిషన్' అధ్యక్షుడు శ్రీ కె. సంతానాన్ని, ఆయున సహచరులను అభినందిస్తున్నాను

కార్పొరేషన్ పన్ను, ఆదాయపు పన్నుపై సర్‌చార్జి వీటిని మినహాయించగా వుండే ఆదాయపు పన్ను మొత్తంలో, పంపకాలు చేయదగిన మొత్తంలో మన రాష్ట్రములవాటా 100కి 55 పాళ్ళనుంచి 60 పాళ్ళకు పెంచబడింది. రాష్ట్రాలకు కేటాయించదగిన మొత్తంలో ఆంధ్ర ప్రదేశ్ వాటా పూర్వంలో 8.01 శాతం ఉంటే ఇప్పుడు 8.12 శాతం నిర్ణయింపబడింది. ఎక్సైజు డ్యూటీల సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర ప్రభుత్వం పంచుకోవలసిన విషయాల పట్టి ఇంకెక్కువగా విస్తరించబడింది. ఇప్పుడు పొగాకు, నిప్పు పెట్టెలు, పంచదార, తేయాకు, కాఫీ, కాగితం, ముఖ్యంకాని వెజిటబుల్ ఆయిల్స్ ఈ పట్టీలో చేర్చబడినవి. కాని వసూళ్ళలో రాష్ట్రపు వాటా 40 నుంచి 25 శాతమునకు తగ్గించ బడింది. పూర్వములో 8 9 శాతమునకు బదులు ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ వాటా 9.38 శాతముగా ఉంటుంది.

వరదలు, క్షామాలులాంటి ప్రకృతి ప్రమాదాల సందర్భములలో అనుకోకుండా చేయవలసి వచ్చే ఖర్చు నిమిత్తమై ఏర్పాటు చేయబడే నిధికి ప్రతి సంవత్సరమూ, ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ కొంత మొత్తాన్ని కేటాయించాలనికూడా పైచెప్పిన సంఘం సూచించినది. ఆంధ్ర ప్రదేశ్ ఏడాదికి ఈ విధంగా రూ. 75 లక్షల మొత్తాన్ని కేటాయించవలసివుండె.

ఎస్టేటు డ్యూటీ వసూళ్ళ విషయమై, వాటి పంపకానికి ఈ సంఘం నిర్దిష్టమైన సూత్రాలను నిర్వచించింది.

1 ప్రతి రాష్ట్రంలో ఉన్న స్థిరాస్థి మొత్తపు విలువను ఆధారం చేసుకొనటం.

2 స్థిరాస్థి కానివాటికి సంబంధించిన వసూళ్ళ విషయంలో జనాభాను ప్రాతిపదికగా ఎంచటం.

రైల్వే రుసుములపై పన్ను, పాత అమ్మకపు పన్నుస్థానే మిల్లు బట్టలపై, పంచదారపై, పొగాకు పై ఏర్పరచిన అదనపు యూనియన్ ఎక్సైజు డ్యూటీలు—వీటిమీద వచ్చే మొత్తాలను రాష్ట్రాల మధ్య ఏ సూత్రాలననుసరించి పంపిణీ చేయవలసిందికూడా పై సంఘం నిర్దేశించింది. ఐతే ఈ అదనపుఎక్సైజు డ్యూటీల ద్వారా వచ్చే ఆదాయంఅమ్మకపు పన్ను రద్దుకావటంవల్లవచ్చే నష్టాన్ని భర్తీ చేయటానికి వి యోగింప బడుతుంది.

## *Presentation of Budget for the year 1958-59.*

రెండవ ఆర్థిక విచారణ సంఘపు సిఫార్సుల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు కలిగే మొత్తం అభివృద్ధి ఈవిధంగా ఉంటుంది.—

| | | 1957-58 | | 1958-59 |
|---|---|---|---|---|
| | | బడ్జెటు | సవరింపు తర్వాత | బడ్జెటు |
| | | రూ. కోట్లు | రూ. కోట్లు | రూ. కోట్లు |
| 1. | ఆదాయపు పన్నులో వాటా | 4.88 | 5.95 | 6.25 |
| 2. | యూనియన్ ఎక్సైజు డ్యూటీలలో వాటా | 1 71 | 2.69 | 2.76 |
| 3. | సహాయపు గ్రాంటు | 0 24 | 4.00 | 4.00 |
| 4. | రైల్వే రుసుములపై పన్ను | ... | 0.46 | 0.87 |
| | మొత్తం | 6 83 | 13.10 | 1388 |

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వమిచ్చే ఋణాలను తిరిగి తీర్చుకొనే గడువు గురించి, వాటిపై వడ్డీ రేటు గురించి, ఏర్పాట్లను సులభం చేయటానికి, వడ్డీ బాకీ విషయమై రాష్ట్రాల ఆర్థిక సౌకర్యం కలిగించటానికి, రెండవ ఆర్థిక విచారణ సంఘం ఈ విధంగా సిఫార్సు చేసింది—వలస వచ్చిన వారి పునరావాసానికి ఇచ్చిన ఋణాలు, వడ్డీ లేని ఋణాలు కాకుండా 15—8—1947 నుంచి 31-3-1956 వరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల కిచ్చిన అన్ని ఋణాల (31-3-1957 నాటికి ఉన్న) మొత్తాలను నాలుగు ఋణాలుగా ఏర్పాటుచేయవలెనని. వీటిని 2 1/2, 3 శాతముల వడ్డీ రేట్లతో 15, 30 సంవత్సరాల తర్వాత తీర్చుకోవచ్చునని వారు సిఫార్సు చేశారు.

కేంద్రప్రభుత్వ ఋణాల స్థిరీకరణకు సంబంధించిన పైఏర్పాట్లతో సహాఆర్థికవిచారణసంఘ సిఫార్సులన్నిటినీ అంగీకరించటానికి నిశ్చయించుకొన్నట్లుమొదట్లో కేంద్రప్రభుత్వం ప్రకటించింది. కాని, తర్వాత ప్రత్యేకంగా ఈఏర్పాట్ల సిఫార్సుమాత్రంఇంకా పరిశీలనలోవున్నదని ఈప్రశ్నను గురించి తుదినిర్ణయానికి వచ్చేదాకా పాతఏర్పాట్లే అమలులోవుంటాయని తెలియజేసింది. ఇందుమూలకంగా వడ్డీరేట్లవిషయమై అసలుమొత్తం చెల్లింపువిషయమై సిద్ధించేతగ్గింపులను 1957—58 సవరింపు అంచనాలలోగాని, 1958—59 బడ్జెటు అంచనాలలోగాని లెక్కలోకితీసుకొనలేదు. ఈపునరాలోచన జరిగాకయినా, కేంద్రప్రభుత్వం రాష్ట్రాల కనుకూలంగా నిర్ణయిస్తుందని ఆశిద్దాం.

ఆర్థికవిచారణసంఘ సిఫార్సులు మొత్తంమీద మనకుచాలావరకు తోడ్పడినవి.

కాని దురదృష్టవశాత్తు, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లోని మెట్టభూముల్లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగాలేవు. సరియైనవానలు లేకపోవటం మూలకంగా పైరులుదెబ్బతిన్నవి. శిస్తు మినహాయింపులుచేయటానికి అవసరమైనసందర్భాలలో తక్కావీశిస్తు బకాయీల వసూళ్ళను వాయిదావేయు

యటానికి ప్రభుత్వంనిశ్చయించింది. పంటచెరువుల మరమ్మతులద్వారా కొంతసహాయాన్ని సమకూరుస్తున్నాముకూడా.

తెలంగాణాప్రాంతీయ సంఘం:— త్వరలో తెలంగాణా ప్రాంతీయ సంఘం ఏర్పాటు కానున్నది. శాసనాలు, పరిపాలనకు సంబంధించిన ఉత్తర్వులు తెలుంగాణాజిల్లాకు ప్రతికూలంగా ఉండకుండా ఈ సంఘంచూసుకోవచ్చు. తెలంగాణాప్రజల న్యాయబద్ధమైన ప్రయోజనాలకు రక్షణ చేకూర్చుకోటమేకాక ఈసంఘం రెండు ప్రాంతాల హృదయ ఐక్యతకు పాటుపడాలి.

లెజిస్లేటివ్ కౌన్సిలు:—ఆంధ్రప్రదేశ్‌లో 90 మంది సభ్యులతో లెజిస్లేటివ్ కౌన్సిలు త్వరలో ఏర్పాటుకానున్నది. ఎన్నికలన్నీ జరిగి 1958 జూలై 1 వతేదిన కౌన్సిలు ఏర్పడగలదని అనుకుంటున్నాము.

## 1956-57 నికరపు లెక్కలు

రివిన్యూ ఖర్చు:—1956—57 సంవత్సరపు ఆంధ్రరాష్ట్రపు బడ్జెటులో రివిన్యూరాబడిపద్దు క్రింద రూ. 23.71 కోట్లుఅని, రివిన్యూ ఖర్చుక్రింద రూ. 26.95 కోట్లుఅని అంచనావేయబడింది. అంటే రివిన్యూ తరుగు రూ. 3.24 కోట్లు అన్నమాట. పూర్వహైదరాబాదు రాష్ట్రంలోని తెలంగాణా రాబడిఖర్చు పద్దులు 1956 నవంబరు 1వ తేదినుండి ఆంధ్రరాష్ట్రపువాటితో జతపరచబడినవి. ఇందుమూలంగా 1957 మార్చిమాసాంతానికి ఆంధ్రప్రదేశ్ లెక్కలు ఈక్రిందివిధంగా ఉన్నవి.:—

(అ) ఆంధ్రరాష్ట్రపుపూర్తి 12 నెలల రివిన్యూ, ఖర్చు,

(ఆ) తెలంగాణాప్రాంతపు 5 నెలల (అంటే 1956 నవంబరు 1 నుంచి 1957 మార్చి 31 వరకు) రివిన్యూ, ఖర్చు.

ఈలెక్కలబట్టి మొత్తం రివిన్యూకింద రూ. 38.44కోట్లు, రివిన్యూఖర్చు రూ. 38.01 కోట్లు అనితేలుతుంది. అనగా 1956—57 సంవత్సరానికి రూ. 43 లక్షల రివిన్యూ మిగులు ఉంచవచ్చునమాట.

పెట్టుబడి పద్దు క్రింద ఖర్చు:— 1956—57 ఆంధ్రప్రాంతాలకు 12 నెలలు, తెలంగాణా ప్రాంతానికి 5 నెలలు) తో జరిగిన మొత్తంపెట్టుబడి ఖర్చు రూ. 21.24 కోట్లు.

పూర్వహైదరాబాదు రాష్ట్రంలో 1956—57 సంవత్సరపు మొదటిఏడుమాసాలకు రెవెన్యూ రూ. 13.04 కోట్లు అని, ఖర్చు రూ. 16.62 కోట్లు అని ఇటీవల సమాచారం వలన తెలిసింది. అంటేరివిన్యూ తరుగు రూ. 3.58 కోట్లు. 1956 ఏప్రిల్ 1 నుంచి అక్టోబరు 31 వరకు పూర్వహైదరాబాదు రాష్ట్రంలోజరిగిన పెట్టుబడి ఖర్చు రూ. 3.17 కోట్లు.ఈఅంకెల్లో, షుమారు 100కి 60 పాళ్ళు తెలంగాణాకు సంబంధించినట్లు ఎంచుకొనవచ్చును.

ప్రభుత్వ ఋణం:—1957 మార్చి నెలాఖరుకుపూర్వ హైదరాబాదు రాష్ట్రంలోని తెలంగాణా వాటాతో సహా ఆంధ్రప్రదేశ్ మొత్తపు పభుత్వఋణం రూ 129.11 కోట్లు — రిజర్వు బ్యాంకు నుంచి తీసుకొన్న తాత్కాలికపు అడ్వాన్సులు కాకుండా. - - -

*Presentation of Budget for the year 1958-59.*

ఋణం, డిపాజిట్లు వగైరా వ్యవహారాలు — 1956—57 లో ఋణం, డిపాజిట్లు వగైరాల వ్యవహారముల నికరఫలితం రూ. 18.94 కోట్లు.

రొక్కపు నిల్వలు:—1957 మార్చి ఆఖరుకు ఉన్నరొక్కపు నిల్వలమొత్తం రూ. 16 లక్షలు అయితే ఇందుకు రిజర్వుబ్యాంకు నుంచి తెచ్చుకున్న ఒవర్ డ్రాఫ్ట్ రూ. 3.71 కోట్లు ఉన్నది కాబట్టి నిజానికి రొక్కపు నిల్వ మొత్తం రూ 3.55 కోట్లు తరుగు అన్నమాట.

## 1957-58 సవరింపు అంచనాలు

రివిన్యూ రాబడి:— 1957—58బడ్జెట్ అంచనాలలో మొత్తంరివిన్యూ రూ.53.14కోట్లు ఉంటుందని లెక్కించబడింది. ఇందులో రివిన్యూ పద్దు క్రింద తమవంతు ప్రణాళిక ఖర్చుకుగాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్లు రూ. 5.19 కోట్లుఅని మిగతారూ 47.95 కోట్లు రాష్ట్రపుమామూలు రివిన్యూఅనిఅంచనావేయబడింది. సవరింపబడినఅంచనాల ప్రకారం, రివిన్యూరాబడిరూ. 61.08 కోట్లు అనితేలింది. ఇందులో మామూలురాబడి రూ. 57 51 కోట్లు. ప్రణాళికాకార్య క్రమాలకుగాను కేంద్ర ప్రభుత్వపు గ్రాంట్లు రూ.3.57 కోట్లు.

1957—58 మామూలు రాబడి క్రింద రూ. 9.56 కోట్లు పెరుగుదలకు కారణం రెండవ ఆర్థిక విచారణ సంఘపు తీర్పు ఫలితంగా కలసివచ్చిన కేటాయింపులు. క్రొత్తగా వేసినపన్నుల మూలంగా కూడా రాబడి కొంత పెరిగింది. అయితేఅటువైపు కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లలో రూ. 1.62 కోట్లుతగ్గింపు జరిగింది. దీనికికారణం 1957—58 లో ప్రణాళికా కార్య క్రమాలపై రివిన్యూ ఖర్చు సొంతం జరుగక పోవడం.

రివిన్యూ ఖర్చు:—1957—58 లో మొత్తం రివిన్యూ ఖర్చు రూ. 58.62 కోట్లు ఉండ గలదని అంచనా వేయబడింది. సవరింపబడిన అంచనాల ప్రకారం ఈ మొత్తం రూ. 57.96 కోట్లు అని తేలింది.

వివరాలు:—

| | 1957—58 బడ్జెటు | 1957—58 సవరించిన అంచనా |
|---|---|---|
| | రూ. కోట్లు | రూ .కోట్లు |
| మామూలుఖర్చు | 48.69 | 50.05 |
| ప్రణాళికఖర్చు | 9 93 | 7.91 |
| | 58.62 | 57.96 |

## Presentation of Budget for the year 1958-59.

మామూలు ఖర్చులో రూ. 1.36 కోట్లు పెరుగుదల ఉంటే ప్రణాళిక ఖర్చు క్రింద రూ. 2.02 కోట్లు తరుగుదల ఉన్నది. మామూలు ఖర్చు క్రింద పెరుగుదల క్రింద విధంగాఉన్నది.

| అంశం. | పెరుగుదల రూ. లక్షలు |
|---|---|
| వడ్డీ | 16 |
| విద్య | 7 |
| వైద్యం | 16 |
| పరి శ్రమలు | 7 |
| అపీ, ఇవీ | 21 |
| సివిల్ నిర్మాణాలు | 27 |
| క్షామ పీడుతులకు సహాయం | 76 |
| కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ సేవాకార్యక్రమం | 34 |

పెరుగుదలలిలావుంటే కొంత తరుగుదల కూడా ఉన్నది. ఆ వివరాలు:—

| ఆంశం | తరుగుదల రూ. లక్షలు |
|---|---|
| మూలనిధి (సింకింగ్ ఫండ్) కి ఇవ్వవలసిన పద్దుక్రింద | 58 |
| ఇతర పద్దుల క్రింద | 10 |

క్షామ పీడితుల సహాయం క్రింద కనబడే పెద్ద కేటాయింపు క్షామ నివారణ నిధికి ఇచ్చే వాటాను తెలియజేస్తుంది. కరువు, కాటకం, అనావృష్టి, వరదలు వగైరా ప్రకృతి ప్రమాదాల సందర్భంలో సహాయ కార్యక్రమాల నిమిత్తం గత దశాబ్దిలో రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన ఖర్చును, ఈ అనుకోని అవసరాల మూలంగా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులో కలిగిన ఇబ్బందులను పరిశీలించి రెండవ ఆర్థిక విచారణ సంఘం ఇట్టి అనుకోని ప్రమాదాల నిమిత్తమై రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మొత్తాలను ఏర్పరచుకోవాలనే ఉద్దేశ్యంతో, వివిధ రాష్ట్రాలకుగాను సిఫార్సు చేసిన సహాయ గ్రాంట్ల మొత్తాలనుంచి ఇందు నిమిత్తమై కొంత నిసులు బాటు చేసుకొనటానికి అంగీకరించింది ఆంధ్రప్రదేశ్ ప్రతి ఏటా ఇందు నిమిత్తమై రూ. 75 లక్షలను ప్రత్యేకించాలని, తేలిగ్గా విక్రయమయ్యే ప్రభుత్వ సెక్యూరిటీల రూపంలో ఈ మొత్తాన్ని వినియోగించాలని సిఫార్సు చేసింది. ఈ సూచన అంగీకరించబడింది. ఇందుకనుగుణంగా 1957—58 సవరింప బడిన అంచనాల్లోను, 1958—59 బడ్జెటు అంచనాల్లోనూ తగిన కేటాయింపులు చేయబడినవి.

మహబూబ్‌నగర్, శ్రీకాకుళం, అనంతపురం, నెల్లూరు, కర్నూలు, గుంటూరు ప్రాంతాల్లోని కొన్ని భాగాల్లో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నందున, ఆయా గ్రామాల్లో ఈ ఏడాది సిస్తు వసూలును, బకాయీల వసూళ్ళను, అలాగే తక్కావీ అప్పుల వసూళ్ళను ఒక ఏడాది దాకా వాయిదావేస్తూ

*Presentation of Budget for the year 1958-59.*

ప్రభుత్వం ఇటీవలనే ఉత్తర్వులు జారీ చేసింది. ఇలా వాయిదా వేయుటమేకాక, ఈ క్రింది జిల్లాల్లో చిన్న నీటి పారుదల పనుల క్రింద అదనంగా రూ. 10.20 లక్షల మొత్తాన్ని మంజూరు చేయటానికి నిశ్చయించింది.

| జిల్లా | రూ. లక్షలు | |
|---|---|---|
| శ్రీకాకుళం | 7.00 | (ఇందులో ఈ ఏడాది రూ. 5 లక్షలు, పై ఏడాది రూ. 2 లక్షలు ఖర్చు పెట్టబడుతవి) |
| నెల్లూరు | 2.00 | |
| కడప | 1.00 | |
| కర్నూలు | 0.20 | |

ఆలంపూర్, గద్వాల తాలుకాలో దెబ్బతిన్న గ్రామాలకు తక్కావీ అప్పుల క్రింద రూ. 2.15 లక్షలు అదనపు కేటాయింపు మంజూరు చేయబడింది. అలాగే ఆలంపూరు తాలూకాలో గ్రామాలకు తక్కావీ పద్ధతి క్రింద పశు గ్రాసాన్నికొని, పంపకం చేయటానికిగాను రూ. 16,00 మొత్తం మంజూరు చేయబడింది. ఇతర ప్రాంతాల కలెక్టర్లనుంచి ఇంకా నివేదికలు రావాలి. ఈ పై మొత్తాలు క్షామ నివారణ నిధినుంచి ఖర్చు చేయబడుతాయి. మూల నిధి (సింకింగ్ ఫండ్) క్రింద జరిగిన రూ. 58 లక్షల తగ్గింపు గురించి — రాష్ట్రాల పునర్నిర్మాణ చట్ట నిబంధనల ప్రకారం, పూర్వ హైదరాబాదు ప్రభుత్వం ప్రజల నుంచి, మ. ఘ. వ. నైజాంనుంచి తీసుకున్న ఋణాల బాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించింది. కాబట్టి ఈ ఋణాలను తీర్చటానికిగాను ఒక మూల నిధిని ఏర్పాటు చేయవలసిన అవసరంలేదు. ఈ నిమిత్తమై 1957—58 బడ్జెటు అంచనాలలో వేసిన రూ. 58 లక్షల కేటాయింపును 1957—58సవరింప బడిన అంచనాలనుంచి, అలాగే 1958—59 బడ్జెటు అంచనాలనుంచి మినహాయించడమైనది.

రివిన్యూ మిగులు:—రాబడిలో అభివృద్ధి,ఖర్చులో తగ్గింపులఫలితంగా 1957—58 సంవత్సరం అనుకున్న రూ. 5.48 కోట్ల తరుగుదలకు బదులు రూ. 3.12 కోట్ల రివిన్యూ మిగులుతో ముగియబోతుందని అనుకుంటున్నాము. దానికిసంతోషము.

పెట్టుబడి వినియోగం:—1957—58 బడ్జెటుఅంచనాల్లో మొత్తం పెట్టుబడి వినియోగం క్రింద రూ. 25.04 కోట్లు కేటాయించబడినవి. సవరింపబడిన అంచనాలబట్టి ఈమొత్తం రూ. 24.75 కోట్లు అనితేలింది.

| వివరాలు:— | 1957—58 బడ్జెటు | 1957—58 సవరింపు |
|---|---|---|
| | (రూ. కోట్లు) | |
| ప్రణాళిక క్రింద వినియోగం | 21.93 | 21.40 |
| ప్రణాళిక క్రింద కాకుండా మిగతా వినియోగం | 3.11 | 3.35 |
| మొత్తం | 25.04 | 24.75 |

*Presentation of Budget for the year 1958-59.*

ప్రభుత్వ ఋణం:—ప్రభుత్వ ఋణం 1958 మార్చి నెలాఖరుకు రూ. 144.46 కోట్లకు పెరగవచ్చును.

ఋణం డిపాజిట్లు వగైరా వ్యవహారాలు:— 1957—58 సంవత్సరము ఋణం, డిపాజిట్లు వగైరా వ్యవహారాలబట్టి నికర ఆదాయం రూ. 10.30 కోట్లు ఉండవచ్చును.

రొక్కపు నిల్వ:—పై వ్యవహారాల ఫలితంగా 1957—58 సంవత్సరాంతానికి రొక్కపు నిల్వ తరుగు రూ. 11.17 కోట్లు ఉండవచ్చును

## 1958-59 బడ్జెట్టు అంచనాలు

రివిన్యూ, ఖర్చు — 1958—59 బడ్జెటు అంచనాల ప్రకారం రివిన్యూ రూ. 63.66 కోట్లు, ఖర్చు రూ. 62.78 కోట్లుఅని లెక్కించబడింది 1957—58 సవరింపు అంచనాల ప్రకారం ఈఅంకెలు వరుసగా రూ. 61.08 కోట్లు 57.96 కోట్లు. కాబట్టి 1957—58 సవరింపు అంచనాలలోని రూ. 3.12 కోట్లు రివిన్యూ మిగులు స్థానే 1958—59 లో రివిన్యూ మిగులు రూ 79 లక్షలుంటుందని అంచనా వేయబడింది

రివిన్యూలోని రూ. 2.58 కోట్లు పెరుగుదల ఈ క్రిందిపద్దుల క్రింద జరిగిన హెచ్చు తగ్గుల మూలంగా కలిగింది. వివరాలు:—

| | | రూ లక్షలు |
|---|---|---|
| 1. | బట్ట, పొగాకు, పంచ దారలపై అమ్మకంపన్ను బదులు అదనంగా వేసిన యూని యన్ ఎక్సైజుడ్యూటీలు. | 202 |
| 2. | ఆదాయపుపన్ను | 32 |
| 3. | రైల్వే రుసుములపై పన్ను | 41 |
| 4. | భూమిసిస్తు | 76 |
| 5. | స్టేటు ఎక్సయిజు డ్యూటీలు | 41 |
| 6. | అడవులు | 17 |
| 7. | మోటారు బండ్లపై పన్ను | 19 |
| 8. | డూటీలపై ఇతరపన్నులు | (—) 131 |
| 9. | వ్యవసాయం | 34 |
| 10. | విద్యుచ్ఛక్తి పథకాల ద్వారా వసూళ్ళు | (—) 33 |
| 11. | రోడ్డురవాణాల పథకాల ద్వారా వసూళ్ళు | (—) 10 |
| 12. | కమ్యూనిటీ ప్రాజెక్టులు వగైరా వసూళ్ళు | (—) 21 |
| 13. | ఇతరపద్దులు | (—) 9 |
| | మొత్తం | 285 |
| | లేక | రూ. 2.58 కోట్లు |

*Presentation of Budget for the year 1958-59.*

1957—58 సంవత్సరపు సవరింపు అంచనాలతో పోలిస్తే, 1958—59లో రివిన్యూ ఖరు రూ. 4.91 కోట్లు పెరిగింది. వివరాలు.

| | రూ. కోట్లు 1957—58 సవరింపు అంచనా | 1958—59 బడ్జెట్ అంచనా | పెరుగుదల |
|---|---|---|---|
| ప్రణాళిక | 7 91 | 9.30 | 1.39 |
| మిగతాపద్దులు | 50.05 | 53.57 | 3.52 |
| మొత్తం | 57.96 | 62.87 | 4.91 |

ప్రణాళిక కార్యక్రమాలకై కేటాయింపుల గురించి తర్వాత వివరిస్తాను. ప్రణాళిక క్రిందకు రాని అంశాల విషయమై జరిగిన రూ. 3.52 కోట్ల పెరుగుదల క్రింది పద్దుల క్రింద జరిగిన మార్పుల వలన కలిగింది.

| | రూ. లక్షలు |
|---|---|
| 1. భూమిశిస్తు | 22 |
| 2. అడవులు | 9 |
| 3. వడ్డీ | 65 |
| 4. పోలీసు | 16 |
| 5. విద్య | 64 |
| 6. వైద్యం, ఆరోగ్యం | 63 |
| 7. సివిలు నిర్మాణాలు | 77 |
| 8. ఇవీ, ఇవీ, మిగతా పద్దులు | 36 |
| మొత్తం | 352 |
| లేక రూ. | 3.52 కోట్లు |

1958—59 బడ్జెటుపైన ఆర్థిక కార్యదర్శి నివేదించిన వివరణ పత్రం (మెమొరాండం) లో ఈ మార్పులన్నీ విశదం చేయబడినవి. ప్రణాళిక క్రిందకు రాని రెండవ భాగపు స్కీముల క్రింద కేటాయింపు రూ. 21.37 లక్షలకు మాత్రమే పరిమితం చేయబడింది.

## *Presentation of Budget for the year 1958-59.*

పెట్టుబడి వినియోగం·—ఈ పై ఏడాది బడ్జెటులో పెట్టుబడి ఖర్చు క్రింద రూ. 21.29 కోట్ల మొత్తం కేటాయించబడింది, వివరాలు.

| | రూ. లక్షలు |
|---|---|
| జమీందారీల రద్దు మూలంగా భూస్వాముల కివ్వ వలసిన నష్టపరిహారం | 18.75 |
| నీటి పారుదల స్కీములు | 429.16 |
| ప్రజారోగ్యాభివృద్ధి | 27.20 |
| వ్యవసాయాభివృద్ధి, పరిశోధన | 49.35 |
| పారిశ్రామికాభివృద్ధి | 87 80 |
| బహూదార్థసాధక నదీలోయ స్కీములు | 715.00 |
| సివిల్ నిర్మాణాలు | 365.71 |
| విద్యుచ్ఛక్తి స్కీములు | 356.70 |
| రివిన్యూ పద్దుక్రిందకురాని ఇతర స్టేటు పనులు | 60.13 |
| పింఛనుల మార్పిడి (కమ్యుటేషన్) విలువ | 9.43 |
| అవీ, ఇవీ, మిగతాపద్దులు | 9.53 |
| మొత్తం | 2128.76 |
| లేక రూ. | 21.29 కోట్లు |

ఈ క్రింది ముఖ్యమైన నీటిపారుదల, విద్యుచ్ఛక్తి స్కీముల క్రింద 1958—59 బడ్జెటు కేటాయింపు వివరాలు:—

నీటి పారుదల స్కీములు :

| | రూ. లక్షలు |
|---|---|
| 1. నాగార్జునసాగర్ | 700.00 |
| 2. రాజోలిబండ | 36.06 |
| 3. కృష్ణా బరాజు | 23.07 |
| 4. భైరవానితిప్ప | 28.67 |
| 5. తుంగభద్ర దిగువ కాల్వ | 55.70 |
| 6. తుంగభద్ర ఎగువ కాల్వ | 40.00 |
| 7. కర్నూలు—కడప కాల్వ | 26.03 |

## Presentation of Budget for the year 1958-59.

విద్యుచ్ఛక్తి స్కీములు :

| | |
|---|---|
| 8. మాచ్‌ఖండ్ | 173.94 |
| 9. తుంగభద్ర | 81.64 |
| 10 తెలంగాణా స్కీములు | 55.12 |

ఋణాలు, అడ్వాన్సులు : 1958—59 బడ్జెటు అంచనాలలో ఈ క్రింది ముఖ్య ఋణాలకు అడ్వాన్సులకు చేయబడిన కేటాయింపుల వివరాలు.

| | రూ. లక్షలు |
|---|---|
| 1. మంచినీటి సప్లై, మురుగు పారుదల, రోడ్ల నిర్మాణ పనులకు పురపాలక సంస్థలకు ఋణాలు | 119.79 |
| 2. వ్యవసాయదార్లకు అడ్వాన్సులు . | |
| (అ) అమోనియం సల్ఫేటు సప్లైకు స్వల్ప గడువు ఋణాలు | 160.6[illegible] |
| (ఆ) విత్తనాల సేకరణ , పంపకం | 23.51 |
| (ఇ) ఇతర తక్కావీ అడ్వాన్సులు | 31.12 |
| (ఈ) వ్యవసాయ ఋణాల చట్టం క్రింద ఋణాలు | 47.00 |
| 3. చిన్న పరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకు అడ్వాన్సులు | 14 60 |
| 4. కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ సేవా పథకాల క్రింద ఋణాలు | 72.92 |
| 5. పారిశ్రామిక , తక్కువ ఆదాయవర్గాల గృహనిర్మాణ పథకాలకు ఋణాలు | 68.35 |
| 6. సహకార భూమి తనఖా బ్యాంకులకు స్వల్ప గడువు ఋణాలు | 42.00 |
| 7. సహకార విక్రయాభివృద్ధి పథకం క్రింద సహకార సంస్థలకు ఋణాలు | 22.45 |
| 8. ఇతర చిన్న పథకాలకు ఋణాలు | 89.26 |
| మొత్తం | 691.65 |

ప్రభుత్వ ఋణం:— 1958—59 బడ్జెటు అంచనాలలో, కేంద్ర ఋణ సహాయం రూ. 17 83 కోట్లు ఉంటుందని, పొదుపు ఉద్యమంద్వారా బహిరంగ మార్కెటు ఋణంద్వారా మరొక రూ 6 కోట్లు మొత్తం లభించగలదని లెక్కించబడింది.

చెల్లింపు వైపున, కేంద్ర ప్రభుత్వం వద్దనుంచి వివిధ ఉద్దేశ్యాలకై తీసుకున్న ఋణాలను తీర్చుటానికి గాను రూ. 6.22 కోట్లు కేటాయింపబడినవి. ముఖ్యమైన అంశాలు :

| | రూ. లక్షలు |
|---|---|
| 1. రసాయనపు ఎరువుల కొనుగోలుకై స్వల్పగడువు ఋణాలు | 60.00 |
| 2. దఫాలవారీగా చెల్లింపవలసిన ఋణాల అసలు మొత్తపు దఫాలవారీ చెల్లింపు | 423.10 |
| 3. మద్రాసు ప్రభుత్వ ఋణంలో ఈ ప్రభుత్వపు వాటా | 38.86 |
| మొత్తం | 521.96 |

*Presentation of Budget for the year 1958-59.*

## ప్రణాళికపై మొత్తం వినియోగం

ఆంధ్ర ప్రదేశ రెండవ పంచవర్ష ప్రణాళికపై మొత్తం రూ. 175 కోట్లు ఖర్చు అవుతుంది ప్రణాళిక మొదటి సంవత్సరంలో, అనగా 1956—57లో రూ 29.78 కోట్ల కేటాయింపుకు, నికర ఖర్చు రూ. 24.96 కోట్లు అయింది 1957—58 సంవత్సరానికి రూ. 35.2 కోట్లు కేటాయించ బడింది. ఇప్పటికి జరిగిన పని బట్టి చూస్తే, నికర ఖర్చు రూ. 31, లేదా రూ. 32 కోట్లను దాటుతుందని అనిపించదు.

1958—59 సంవత్సరానికి ప్రణాళికా సంఘం ఆమోదించిన ఖర్చు రూ. 30.02 కోట్లు. వివరాలు —

| | రూ. కోట్లు |
|---|---|
| రివిన్యూ పద్దు క్రింద | 9.31 |
| పెట్టుబడి పద్దు క్రింద | 18.42 |
| ఋణాలు, అడ్వాన్సులు | 2.29 |
| మొత్తం | 30.02 |

1958—59 సంవత్సరానికి నిర్ణయింపబడిన ఈ ప్రణాళిక వ్యయ పరిమాణం నాతోపాటు శాసన సభ యావత్తుకూ నిరుత్సాహ జనకంగా ఉందనే భావిస్తాను కాని ఇట్టి తక్కువ పరిమాణాన్ని ప్రణాళికా సంఘం నిర్ణయించటానికి కారణాలు లేకపోలేదు. విదేశీ ద్రవ్య మారకపు ఇబ్బందులు, ప్రణాళికలోని ముఖ్య భాగాలపైనే డబ్బు వెచ్చించవలసిన అవశ్యకత, మరి ఖర్చులో మన రాష్ట్రం తన వాటాను తను భరించగలిగే సామర్థ్యం ఇవన్నీ కారణాలు. అయితే పై ప్రణాళిక మొత్తానికి అదనంగా, కేంద్రం సూచించే కార్యక్రమాల నిమిత్తమై కేంద్ర ప్రభుత్వం రూ. 2.61 కోట్లను ఇస్తుంది.

ప్రణాళిక గడువులోని మొదటి రెండేళ్లలో అయిన ఖర్చు బట్టి 1958—59లో చేయ దలచుకున్న ఖర్చు బట్టీ చివరి రెండు సంవత్సరాల్లో ఖర్చు వేగాన్ని త్వరితం చేయవలసి వస్తుంది—ప్రణాళిక మొత్తం వ్యయ ధనాన్ని రూ. 175 కోట్లను పూర్తిగా వినియోగించుకొనటానికి.

బడ్జెట్‌తోపాటు ప్రత్యేక సంపుటిలో ప్రణాళిక కార్యక్రమాలన్నిటి జాబితా ఇవ్వబడింది. ఏపదు కాపద్దు కేటాయింపు వివరాలు మాత్రము యీ క్రింద యివ్వబడినవి.

(అ) రివిన్యూ పద్దు—

| | రూ. లక్షలు |
|---|---|
| 7. భూమి శిస్తు | 1.71 |
| 10. అడవులు | 10.61 |
| 25. సామాన్య పరిపాలన | 13.99 |
| 37. విద్య | 126.22 |

*Presentation of Budget for the year 1958-59.*

| | | రూ. లక్షలు |
|---|---|---|
| 38. | వైద్యం | 68.17 |
| 39. | ప్రజారోగ్యం | 39.98 |
| 40. | వ్యవసాయం | 132.62 |
| 41. | పశువైద్యం | 46.36 |
| | (అ) రివిన్యూ పద్దు— తరువాయి | |
| 42. | సహకారం | 78.91 |
| 43. | పరిశ్రమలు | 68.98 |
| 47. | అవి, ఇవి | 109.56 |
| 50. | సివిల్ నిర్మాణాలు | 24.95 |
| 52. | **A** విద్యుచ్ఛక్తి పథకాలకు సంబంధించిన ఇతరరివిన్యూ ఖర్చు | 3.00 |
| 57. | అవి, ఇవి | 7.66 |
| 63. | **B.** సమాజాభివృద్ధి జాతీయ విస్తరణ కార్యక్రమాలు వగైరా | 198.37 |
| | మొత్తం (అ) | 930.39 |

| | | |
|---|---|---|
| ఆ | పెట్టుబడి పద్దు క్రింద | |
| 65. | **A.** అడవులపై పెట్టుబడి వినియోగం | 6.19 |
| 68. | నీటిపారుదల వనర్లు, (వగైరా వ్యాపార సంబంధపు) నిర్మాణాలు | 324.38 |
| 68. | డిటో (వ్యాపారపువి కానివి) | 23.58 |
| 70. | ప్రజారోగ్యాభివృద్ధిపై పెట్టుబడి వినియోగం | 14.03 |
| 71. | వ్యవసాయాభివృద్ధి, పరిశోధన పథకాలపై పెట్టుబడి వినియోగం | 62.62 |
| 72. | పారిశ్రామికాభివృద్ధిపై పెట్టుబడి వినియోగం | 59.80 |
| 80. | **A.** బహుళార్థ సాధక నదీ స్కీములపై పెట్టుబడి వినియోగం | 715.00 |
| 81. | రివిన్యూ పద్దు క్రిందకురాని సివిల్ నిర్మాణాల పెట్టుబడి పద్దు | 267.72 |
| | ఆ పెట్టుబడి పద్దు క్రింద— తరువాయి | |
| 81. | **A.** విద్యుచ్ఛక్తి స్కీములపై పెట్టుబడి వినియోగం | 310.70 |
| 82. | రివిన్యూ పద్దు క్రిందకురాని ఇతర స్టేటు పనులపై పెట్టుబడి వినియోగం | 52.05 |
| 85. | **A.** ప్రభుత్వ వ్యాపార స్కీములపై పెట్టుబడి వినియోగం | 6.08 |
| | మొత్తం (ఆ) | 1842.15 |

*Presentation of Budget for the year 1958-59.*

(ఇ) ఋణాలు, అడ్వాన్సులు:—

| | | | |
|---|---|---|---|
| ఋణాలు, అడ్వాన్సులు | | రూ. 229.08 | లక్షలు |
| వెరసి మొత్తం | | రూ. 3001.62 | లక్షలు |
| | లేక | రూ. 30.02 | కోట్లు |

1958—59 సంవత్సరపు రూ. 30.02 కోట్లు ప్రణాళిక ఖర్చుకు గ్రాంట్లద్వారా, ఋణాల ద్వారా, కేంద్ర ప్రభుత్వం రూ. 18 కోట్లు సహాయం జేస్తానని మాట ఇచ్చింది. మిగత రూ. 12.02 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం క్రింది విధంగా సమకూర్చుకుంటుంది.

| | | రూ. కోట్లు |
|---|---|---|
| 1. | రివిన్యూ మిగులు | 6.69 |
| 2. | రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విధించే అదనపు పన్నులు | 1.00 |
| 3. | ప్రభుత్వ ఋణం, పొదుపు ఉద్యమం | 6.00 |
| 4. | తక్కావీ బకాయిలు, మిగతా అప్పలు వగైరా చిల్లరమల్లర పెట్టుబడివసూళ్ళు | 4.55 |
| 5. | కేంద్ర ఋణాల చెల్లింపు | —6.22 |
| | మొత్తం | 12.02 |

## సమాజాభి వృద్ధి కార్యక్రమం

సమాజాభివృద్ధి, జాతీయ విస్తరణ సేవాకార్యక్రమాలు రాష్ట్రంలో 1952—53 నుంచి అమలులో ఉన్నవి. ప్రస్తుతం మన రాష్ట్రంలో మొత్తం 185 బ్లాకులు పని చేస్తున్నవి. —సమాజాభివృద్ధి బ్లాకులు 47, జాతీయ విస్తరణ సేవా బ్లాకులు 112, అభివృద్ధానంతరం బ్లాకులు 22, సకలార్థసాధక ప్రాజెక్టులు 4, ఈ బ్లాకుల మొత్తం వైశాల్యం 43,886 చ. మైళ్ళు. మొత్తం గ్రామాల సంఖ్య 12,917. జనాభా 136 లక్షల మంది. పై ఏడాది క్రొత్తగా 65 జాతీయ విస్తరణ బ్లాకులు ఏర్పాటు చేయ బడుతవి. 18 జాతీయ విస్తరణ సేవా బ్లాకులు సమాజాభివృద్ధి బ్లాకులుగా మార్చబడుతవి. 1955—56 సంవత్సరపు 17 సమాజాభివృద్ధి బ్లాకులు 1958 ఏప్రిలు 1 వ తేదీన అభివృద్ధానంతర బ్లాకులుగా మారుతవి. అప్పటికి అభివృద్ధానంతర బ్లాకులు మొత్తం 39 ఉంటాయి.

జిల్లా అధికార్లతో సంప్రతింపులు జరిగాక, బ్లాకులన్నిటికీ 1957—58 సంవత్సరంలో చేయ వలసిన కార్యక్రమాలకు లక్ష్యాలు నిర్దేశింపబడినవి. బ్లాకుల్లో జరుగుతున్న పని ఎలా అభివృద్ధి చెందుతోంది అనే విషయమై రాష్ట్ర స్థాయిలో, జిల్లాస్థాయిలో పరిశీలన జరుగుతూవుంటుంది. సమీక్ష చేయబడుతూవుంటుంది. ఆహారోత్పత్తిని అధికం చేయటానికై వ్యవసాయ కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యం చూపబడుతున్నది. 1957 ఏప్రిలు 1వ తేదీనుండి 1957 డిసెంబరు 31వ తేదీ వరకు వున్న మధ్యకాలానికి వ్యవసాయం, నీటి పారుదల, భూమి బాగుచేతల క్రింద నిర్దేశింపబడిన లక్ష్యాలు చాలా సందర్భాల్లో పూర్తి చేయబడినవి.

*Presentation of Budget for the year 1958-59,*

వివిధ అభివృద్ధి కార్యక్రమాల క్రింద రూ. 151 లక్షల మొత్తం బ్లాకులన్నిటిలో ఖర్చు అయింది ప్రజలు రూ. 76 లక్షలను విరాళంగా ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వం సగం ఖర్చు భరించే స్థానికాభివృద్ధి పనుల కార్య క్రమం గడచిన నాలుగేళ్ళ నుంచి అమలులో ఉన్నది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం రూ. 49.72 లక్షలు గ్రాంటుగా ఇచ్చింది. మళ్ళీ అంత మొత్తం ప్రజలనుంచి, స్థానిక సంస్థలనుంచి వసూలైనది. ఖర్చు మొత్తం మీద తృప్తి కరంగానే జరుగుతోంది. కాని తెలంగాణాలోని కొన్ని జిల్లాల్లో ప్రజలు తగినంతగా తోడ్పడకపోవటం వలన, ఖర్చు అనుకొన్నంతగా జరగలేదు. ఈ స్థానికాభివృద్ధి పనుల నిర్వహణకు ప్రత్యేకంగా ఎంజినీరింగ్ సిబ్బంది లేక పోవటంలాంటి కొన్ని ఇబ్బందులుగూడా ఉన్నవి. ఇందు నిమిత్తమై ప్రత్యేక ఎంజినీరింగ్ సిబ్బందిని ని నియమించటానికి ప్రభుత్వం అంగీకరించింది. ఈ కార్యక్రమాన్ని అమలు జరుపటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొనవలసిందిగా కలెక్టర్లను, ఇతర రివిన్యూ అధికార్లను ఆదేశించటమైనది.

## 'లావాదేవీలు (వేస్ అండ్ మీన్స్)'

1957—58 సంవత్సరం రూ. 16 లక్షల రొక్కపు నిల్వతో ఆరంభమైనది. అయితే దానికి ప్రతిగా అటు రిజర్వు బ్యాంకునుంచి తీసుకొన్న రూ. 3.71 కోట్ల ఓవర్ డ్రాఫ్ట్ ఉన్నది. కాబట్టి నిజానికి రొక్కపు నిల్వ రూ. 3.55 కోట్ల తరుగులో ఉన్నది. 1957—58 సవరింపు అంచనాలబట్టి రూ. 3.12 కోట్ల రివిన్యూ మిగులు, పెట్టుబడి పద్దు క్రింద రూ. 10.74 కోట్ల తరుగు కనబడు తున్నది. అంటే మొత్తంమీద తరుగు రూ. 7.62 కోట్లు . ఆరంభపు రొక్కపు నిల్వకు దీనిని చేర్చి నచో, 1957—58 సంవత్సరం రూ. 11.17 కోట్ల తరుగు రొక్కపు నిల్వతో ముగుస్తుంది. ఈ పై పై అంకెలు వివిధ శాఖల ప్రణాళికా వినియోగం క్రింద నిర్దేశించిన రూ. 33.11 కోట్ల మొత్తం మీద ఆధారపడి తయారుచేసినట్టివి. అయితే ప్రస్తుత పని వేగాన్ని బట్టి చూస్తే , ప్రణాళిక కార్యక్రమాలపై జరిగే నికర ఖర్చు రూ. 31 కోట్లు దాటక పోవచ్చును. కాబట్టి ముగింపు రొక్కపు నికర నిల్వ రూ. 9.0 కోట్ల తరుగులో ఉండవచ్చునని అంచనా వేయబడుతున్నది.

ఇక 1958—59 సంవత్సరం ఈ క్రింది వ్యవహారాల ఫలితంగా రూ. 11.75 కోట్ల రొక్కపు నిల్వతో ముగియ వచ్చును.

| | | రూ. లక్షలు |
|---|---|---|
| (అ) | ఆరంభపు నిల్వ | — 1117.11 |
| (ఆ) | రివిన్యూ మిగులు | 78.54 |
| (ఇ) | పెట్టుబడి ఖర్చు | 2128.76 |
| (ఈ) | కేంద్ర ప్రభుత్వంనుండి ఋణాలు | 1783.33 |
| (ఉ) | బహిరంగ మార్కెటు ఋణాలు, పొదుపు ఉద్యమంలో వసూళ్ళ వాటా | 600.00 |

*Presentation of Budget for the year 1958-59.*

| | | రూ. లక్షలు |
|---|---|---|
| (ౠ) | కేంద్ర ప్రభుత్వానికి, మద్రాసు ప్రభుత్వానికి ఋణాలు చెల్లింపు | 621.96 |
| (ఌ) | రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఋణాలు, అడ్వాన్సులు నికరపు వసూళ్లు | 6.07 |
| (ౡ) | ఇతర అప్పు, డిపాజిట్లు పద్దులు వగైరా (నికరం) | 237.49 |
| (ఎ) | ముగింపు నిల్వ | —1174.54 |

## ప్రభుత్వ ఋణం

రిజర్వు బ్యాంకు నుంచి తీసుకొన్న తాత్కాలిక అడ్వాన్సులు మినహాయిస్తే మొత్తం ప్రభుత్వ ఋణం 1957 మార్చి నెలాఖరుకు రూ. 129 11 కోట్లు ఉన్నది ప్రణాళిక కార్యక్రమాలకు, ఇతరాలకు మామూలుగా కేంద్ర ప్రభుత్వంచేసే ఋణ సహాయానికి అదనంగా, ప్రభుత్వం రూ. 5 కోట్లు ప్రజలనుంచి ఋణం సేకరించగలదని, పొదుపు ఉద్యమంలో రాష్ట్రపు వాటా క్రింద రూ. 89 లక్షల మొత్తం రాగలదని భావించి 1957—58 బడ్జెటు అంచనాలను తయారు చేయుటం జరిగింది. దేశంలోని ద్రవ్య పరిస్థితులబట్టి, ముఖ్యంగా ప్రభుత్వ ఋణాలకు ప్రస్తుత మున్న తక్కువ విలువల బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఋణ సంపాదనను విరమించుకొనవలసి వచ్చినది. పొదుపుఉద్యమం పైనే దృష్టిని లగ్నం చేయాలని నిర్ణయించటం జరిగింది. ఇక ముందునుంచి పొదుపు ఉద్యమపు నికర వసూళ్ళలో మూడింట రెండు పాళ్ళు రాష్ట్రాలకు అదనపు ఋణాల రూపంలోఇవ్వటం జరుగవచ్చుననికేంద్ర ప్రభుత్వం తెలియ జేసింది. పొదుపు ఉద్యమంక్రింద రాష్ట్రంలో రూ. 9.25 కోట్లను వసూలుచేయాలని నిర్ణయింపబడింది. ఇందులో రూ. 6 కోట్లు రాష్ట్రానికి తన వాటాగా రావచ్చును పూర్వ సంవత్సరాల బకాయీలతో సహా 1957—58 సంవత్సరపు పొదుపు మొత్తాలలో రాష్ట్రపు వాటా రూ. 4 కోట్లుఅని అంచనా వేయబడినది వివిధపద్దులక్రింద కేంద్ర ఋణ సహాయం రూ. 17.85 కోట్లు ఉంటుంది. కేంద్రానికి చెల్లించవలసిన పాత ఋణాలు రూ. 6 50 కోట్లు ఉంయింది. 1958 మార్చి ఆఖరుకు ఈ విధంగా ప్రభుత్వ ఋణం రూ. 144.46 కోట్లు ఉండవచ్చును. 1958—59 సంవత్సరానికి, క్రింది పద్దుల క్రింద కేంద్ర ఋణ సహాయం రూ. 17.83 కోట్లు ఉండగలదని అంచనా వేయబడింది.

| | | రూ. కోట్లు |
|---|---|---|
| 1. | ప్రణాళిక కార్యక్రమాలకు ఋణ సహాయం | 14.60 |
| 2. | రసాయనపు ఎరువుల కొనుగోలు పంపకాలపై స్వల్ప గడువు ఋణం | 1.60 |
| 3. | వరద నిరోధక కార్యక్రమాలకు ఋణం | 0.51 |
| 4. | నీటి సప్లయి కార్యక్రమాలకు ఋణం | 0.80 |
| 5. | గృహ నిర్మాణ స్కీములు (ప్రణాళికలోనివి కాక) కు ఋణం | 0.26 |
| 6. | చిల్లర మల్లరలకు ఋణాలు | 0.06 |
| | మొత్తం | 17.83 |

*Presentation of Budget for the year 1958-59*

పొదుపు ఉద్యమం ద్వారా, బహిరంగ మార్కెట్ ఋణంద్వారా పై ఏడాది రూ 6 కోట్లు లభించవచ్చును. కేంద్ర ప్రభుత్వానికి తీర్చవలసిన ఋణాల క్రింద రూ. 6.22 కోట్లు మొత్తం కేటాయించబడింది. ఈ విధంగా ప్రభుత్వ ఋణం 1958—59లో రూ. 17.61 కోట్లు పెరుగ వచ్చును. 1959 మార్చి నెలాఖరుకు మొత్తం రూ. 162.07 కోట్లు ఉండవచ్చును. ప్రభుత్వ ఋణం మీద చెల్లించవలసిన వడ్డీకూడ 1957—58లో రూ. 5 45 కోట్ల నుండి 1958—59లో రూ. 6.66 కోట్లకు పెరుగబోతున్నది.

## పొదుపు ఉద్యమం

ద్వితీయ ప్రణాళికకు తగిన ధనవసతిని సమకూర్చటంలో పొదుపు ఉద్యమానికి చాలా ప్రాముఖ్యం చూపబడింది. సూటిగా ప్రభుత్వ ఋణాలకు డబ్బు ఇచ్చేందుకుగాని, లేక పెట్టుబడి పెట్టే వ్యక్తులకు ఆర్థిక సహాయం చేసేందుకుగాని, బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలులాంటి పెద్ద పెద్ద సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వాలింక ఆధారపడి వుండటానికి వీలులేదు. అందుకే రాష్ట్రంలోని వసతులపై నేముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై ఎక్కువగా ఆధారపడక తప్పదు. ఈ ప్రాంతాల్లోంచి పొదుపు ఉద్యమం ద్వారా ధనాన్ని సేకరించవచ్చును.

పొదుపు ఉద్యమాన్ని ఎన్ని విధాలసాధ్యమైతే అన్నివిధాలా విస్తృతం చేయుటానికి, ప్రచారంచేయుటానికి, సమాజంలోని అన్ని వర్గాల్లోనూ పొదుపు దృష్టిని అలవరచటానికి రాష్ట్రంలో వివిధ ఏజెన్సీ విధానాలు ఏర్పాటు చేయబడినవి—ప్రభుత్వ ఆఫీసులు, ఫ్యాక్టరీలు, దుకాణాలు, విద్యా సంస్థలు వగైరాల్లో పని చేసేవారికై 'ఇంటర్నల్ ఏజన్సీ' విధానం పాటశాలలో ఉపాధ్యాయులకు ప్రాథమికపాఠశాల ఏజన్సీ విధానం; ఇతర ప్రజానీకానికి, గ్రామాధికార్లకు 'జనరల్ ఆథరైజ్డ్ ఏజన్సీ' విధానం, ఒక సంవత్సరం క్రితం వరకు అమలులో వున్న 'పంచాయతీ అధ్యక్షుల ఏజన్సీ' విధానాన్ని మళ్ళీ అవలంబించే విషయం ఆలోచనలో ఉన్నది.

'జనరల్ ఆథరైజ్డ్ ఏజెన్సీ' విధానాన్ని అమలు జరుపాలనుకునే గ్రామాధికార్లు ఒక ఏడాది వరకు ధరావతుగాని జామీనుగాని కట్టనక్కరలేదు.

ఈ పొదుపు ఉద్యమం బాధ్యత జిల్లాల్లో కలెక్టర్లపై ఉన్నది. కేంద్ర ప్రభుత్వపు ప్రాంతీయ జాతీయ పొదుపు అధికారి చేసే పనిని , వివిధ జిల్లాల కలెక్టర్ల కృషిని సమన్వయం చేయటానికి రివిన్యూ బోర్డులో మొదటి సభ్యుడు పొదుపు ఉద్యమానికి ఎక్స్—అఫీషియో డైరెక్టరుగా ఒక అనుబంధ సంస్థ ఏర్పాటు చేయబడింది. రివిన్యూ బోర్డు మిగతా సభ్యులు, మంత్రులు తమ పర్యటనల్లో పొదుపు ఉద్యమాన్ని బాగా వ్యాప్తిలోనికి తీసుకొని రావటానికి తగిన శ్రద్ధ తీసుకుంటున్నారు. శాసన సభ్యులతో, ప్రముఖులైన సంఘసేవా పరులతో జాతీయ పొదుపు ఉద్యమపు రాష్ట్ర సలహా సంఘం తిరిగి ఏర్పాటు చేయబడింది. ఫిబ్రవరి 15వ తేదినుంచి రాష్ట్రమంతటా పొదుపు వారం జరుపబడింది.

ఇప్పటివరకు జరిగిన వసూళ్ళు ఆశించినంతగాలేవు. ప్రభుత్వోద్యోగులు, సంఘ సేవాపరులు ఇంకెక్కువ కృషిచేస్తే, పై సంవత్సరంలో పని ఇంకెక్కువ బాగా జరుగుతుంది.

## తక్కావీ వగైరా బకాయిలు

వ్యవసాయ, రివిన్యూ తక్కావీ, భూమి శిస్తు, ఎక్సైజు బకాయీల మొత్తం దాదాపు రూ. 10 కోట్లు దాటుతుంది తెలంగాణా ప్రాంతంలోని తక్కావీ బకాయీల పరిస్థితిని సమీక్షించి, ప్రభుత్వం క్రింది సౌకర్యాలను మంజూరు చేయడానికి నిశ్చయించింది.

(1) 1—4—1952 వరకు సంక్రమించిన వడ్డీబకాయి యావత్తూ రద్దుచేయబడుతుంది. వడ్డీకై ఇంతకు మునుపేమైనా చెల్లింపులు జరిగిఉంటే, అవి వాపసు చేయబడవు.

(2) 1366 ఫసలీలో రూ 100 లకు తక్కువ భూమి శిస్తు కట్టవలసివున్న బాకీదార్ల విషయంలో 1—4—1952కి ముందు మంజూరు చేయబడిన ఋణాల మొత్తాలు పూర్తిగా రద్దు చేయబడుతవి

(3) 1—7—1957 నాటికి వసూలుకాని తక్కావీ బకాయి మొత్తాలను ఆరు సాంవత్సరిక దఫాల్లో చెల్లించ వచ్చును. ఆరు లేక ఇంకెక్కువ దఫాల్లో చెల్లించదగు మొత్తాలు ఏమైనా ఇదివరలో ఉండివుంటే, అట్టి దఫాల సంఖ్యలో మార్పు వుండదు.

నిజంగా కష్టాలు ఉన్న సందర్భాలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుంది. పరిస్థితుల బట్టి కొన్ని సౌకర్యాలను మంజూరు చేస్తుంది. కాని అలా అని, ఒక ప్రక్కన ప్రభుత్వం ఆర్థికమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పుడు, ఉన్న వసతులకు, రెండవ ప్రణాళిక ఖర్చుకు మధ్యనున్న లోటును భర్తీ చేసుకొనడానికై చేతికందిన ప్రతి రూపాయిని భద్రం చేసుకొనక తప్పనప్పుడు, భూమిశిస్తు, ఎక్సైజు, తక్కావీ బకాయీలు పేరుకు పోతూవుంటే చూస్తూ కూర్చోటంలో సందర్భం ఏమీలేదు. ఈ సంవత్సరంలో ఈ బకాయీలన్నిటిని వసూలు చేసివేయటానికి ప్రత్యేకంగా కృషిచేయాలి. ఆ విధంగా పై ఏడాది బడ్జెటులో రూ. 2 కోట్లకు జమ చూపబడింది.

## గ్రామీణ పరపతి

రాష్ట్రంలోని కేంద్ర సహకార బ్యాంకులు , భూమి తనఖా బ్యాంకులు గ్రామీణ పరపతి సౌకర్యాలను సమకూరుస్తున్నవి. ఇవి బాగానే పని చేస్తున్నాయి. రిజర్వు బ్యాంకునుంచి, ఇతరత్రా అవి తెచ్చుకొనే ఋణాలకు పూచీకత్తు పడటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వీటికి సహాయ పడుతోంది. ఉదాహరణకు, ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం క్రింది విధంగా పూచీపడింది:—

| కార్యక్రమం | పూచీపడిన మొత్తం రూ. లక్షలు |
|---|---|
| ఆంధ్ర రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్, విజయవాడ. | |
| (1) వ్యవసాయ తరుణపు పనులకై ప్రత్యేక పరపతి పరిమితి | 150 |
| (2) వ్యవసాయపు పనులకు మధ్యరకపు ఋణం | 50 |
| (3) రసాయనపు ఎరువుల పంపకానికి ఋణం | 100 |
| (4) చేనేత సహకార సంఘాలకు ఋణం | 75 |

*Presentation of Budget for the year 1958-59.*

| కార్యక్రమం | ప్రాప్తిపదిక మొత్తం రూ. లక్షలు |
|---|---|
| **హైదరాబాదు సహకార కేంద్ర (ఎపెక్సు) బ్యాంకు** | |
| (1) వ్యవసాయపు పనులకు రిజర్వు బ్యాంకునుంచి తెచ్చుకున్న మధ్యరకపు ఋణం | 25 |
| (2) వ్యవసాయ తరుణంలో పనులకు స్వల్పగడువు ఋణాలు | 100 |
| (3) చేనేత సహకార సంఘాలకు ఋణం | 47 |

ఆంధ్ర రాష్ట్ర సహకార బ్యాంకు ఈ ఏడాది వ్యవసాయపు పనులకుగాను దాదాపు రూ. 11 కోట్ల ఋణం అవసరమని అంచనా వేసింది. ఇందులో స్వల్ప గడువు ఋణాల క్రింద రూ. 7 కోట్లు, మధ్య రకపు ఋణాల క్రింద రూ 1 కోటి, విక్రయానికై ఉత్పత్తిపై ఋణం రూ. 3 కోట్లు. 1958—59 లో రూ 12 50 కోట్ల ఋణ వ్యాపారం ఉండవచ్చును. ఇందులో స్వల్ప గడువు ఋణాల క్రింద రూ. 8.3 కోట్లు, మధ్యరకం ఋణాల క్రింద రూ 1 కోటి, ఉత్పత్తిపై ఋణాల క్రింద రూ. 3.2 కోట్లు. హైదరాబాదు సహకార కేంద్ర (ఎపెక్సు) బ్యాంకు ఈ పద్దుల క్రింద ఈ ఏడాది రూ. 1.4 కోట్లు, పై ఏడాది రూ 3.4 కోట్లు పంపిణీ చేస్తుంది.

## భూమి తనఖా బ్యాంకులగురించి

ఆంధ్ర సహకార భూమి తనఖా బ్యాంకు 1956—57లో రూ. 71 లక్షల వరకు ఋణాలు ఇచ్చింది. 1957—58లో రూ. 92 లక్షల వరకు ఋణాలివ్వ వచ్చును. 1958—59లో ఋణాలు 1.10 కోట్లు ఉండవచ్చునని అంచనా వేయబడింది. ఈ ఏడాదిలో ఈ బ్యాంకు కోటి రూపాయల విలువ వున్న డిబెంచర్లను ప్రకటించింది. అంత మొత్తమూ లభించింది. హైదరాబాదు సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకుపై ఏడాది రూ. 23 లక్షల ఋణాలను సమకూర్చాలని అంచనా వేయబడింది.

## ప్రభుత్వ జీవిత భీమా నిధి

పూర్వ హైదరాబాదు రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగులకు గాను ఒక జీవిత భీమా నిధి ఉండేది. 1—11—1956న మైసూరు రాష్ట్రానికి బదిలీ చేయబడిన ఉద్యోగులకు సంబంధించిన భీమాపనిని మైసూరు ప్రభుత్వ భీమా శాఖ నిర్వహిస్తోంది. బొంబాయి రాష్ట్రానికి వెళ్ళిపోయిన పట్టాదార్లుఆంధ్ర ప్రదేశ జీవిత భీమానిధికి ప్రీమియారుసుములు చెల్లిస్తూనే వున్నారు. మన పుస్తకాల్లో వారి లెక్కలు ఉన్నవి. పట్టాదార్లకు త్వరగా సౌకర్యం కల్పించేందుకై బొంబాయి ప్రభుత్వం తన వాటాను తానే 1—4—1958 నుంచి నిర్వహించుకొనటానికి నిశ్చయించింది. ఈ జీవిత భీమానిధి ప్రయోజన ములను ఆంధ్ర ఉద్యోగులకుకూడ వర్తింపచేయాలనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించింది. పూర్వ ఆంధ్ర రాష్ట్రంలో వారికి కంట్రిబ్యూటరీ పెన్షన్ ప్రావిడెంట్ ఫండ్ రూల్స్ వర్తించేవి. వాటి ప్రకార

వారు జీవిత భీమా సంస్థలోనో, లేక పోస్టల్ జీవిత భీమా నిధిలోనో భీమాచేయవలసివుండె. కాని ఇక ముందు అలాకాక రాష్ట్రప్రభుత్వపు రాష్ట్ర జీవిత భీమానిధినుంచే ఉద్యోగులందరూ పట్టాలు తీసుకోవలె నని నిర్ణయం చేయటం జరిగింది. మరొక నిర్ణయం ఏమంటే—ఇప్పటి రేటు మూల జీతంలో 100 కి 2 పాళ్ళు. ఇకనుంచి ఈ రేటు 4 శాతమునకు పెంచబడుతుంది. ఈ విధంగా అయితే వారికి భీమా ప్రయోజనం ఇంకెక్కువ లభిస్తుంది. ఇంకొక విషయం, ఇంతవరకు స్త్రీ ఉద్యోగులకు నిర్బంధంలేదు. ఇక ముందు నుంచి వారుకూడ భీమా పట్టాలు తీసుకొని తీరాలి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్సూరెన్సు ఫండ్ పేరిట వున్న నిల్వలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద డిపాజిటు చేయబడినవి. ప్రభుత్వము వడ్డీ ఇస్తూ ఉన్నది.

## ట్రెజరీ, అక్కౌంట్సు సిబ్బంది ఏర్పాటు

ట్రెజరీల నిర్వహణను అభివృద్ధి పరచటానికిగాను, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ట్రెజరీ సిబ్బందిని జిల్లాలోని మిగత రివిన్యూ సిబ్బందినుంచి వేరుచేయాలని 1956 ఆరంభంలో నిశ్చయించింది. క్రింది సిబ్బందిని వేరు చేయటం పూర్తిచేయబడినప్పటికి, ట్రెజరీ డిప్యూటీ కలెక్టర్లను మాత్రం ఇంకా రివిన్యూ డిప్యూటీ కలెక్టర్లలోనుంచే నియమించటం జరుగుతోంది. తెలంగాణా ప్రాంతంలో ఏర్పాట్లు కొంచెం తేడాగా వున్నవి. పూర్వ హైదరాబాదు రాష్ట్రంలో జిల్లా ట్రెజరీ అధికార్లకు, ప్రభుత్వ వివిధ శాఖల్లోని అక్కౌంట్సు అధికార్లకుకలిపి ఒకఅక్కౌంట్సు సిబ్బందిశాఖ ఏర్పాటు చేయబడింది. ఈ ఏర్పాటుఇంకా తెలంగాణాలో అమలులో ఉన్నది ఈ సిబ్బంది ఆర్థికశాఖ ఆధిపత్యం క్రింద పని చేస్తున్నది. ఆంధ్రలో, తెలంగాణాలో సబ్ ట్రెజరీలను తహశీల్దార్లే నిర్వహిస్తూ వుంటారు. ఇప్పుడు ఆంధ్ర తెలంగాణాలోని ట్రెజరీ అక్కౌంట్సు సిబ్బందిని సమాన జీత ప్రమాణాలతో ఉద్యోగ నిబంధనలతో ఒకే సిబ్బందిగా ఏకం చేయాలని ఉద్దేశింపబడింది. ఈ సిబ్బంది ఇకముందు ట్రెజరీఅవసరాలకు, ప్రభుత్వ ఆఫీసులలోని అక్కౌంట్సు విభాగాలకు ఉపయోగ పడుతుంది. ట్రెజరీలకు, అక్కౌంట్సుకు పూర్తి కాలపు డైరెక్టరు ఉంటాడు. డిప్యూటీ డైరెక్టర్లు, ట్రెజరీ ఆఫీసర్లు, అక్కౌంటు ఆఫీసర్లు వగైరా ఉంటారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగాలు ఉంటాయి. ఉదాహరణకు లోకల్ ఫండ్ అక్కౌంట్సు ఎగ్జామినర్, జీవిత బీమా నిధి ఆఫీసర్—ఇన్— ఛార్జి వగైరాలు.

హైదరాబాదులో ఒక అకౌంట్సు ట్రైనింగ్ స్కూలు ఉన్నది. ఇక్కడ ట్రెజరీలకు, సబ్—ట్రెజరీలకు, వివిధ అక్కౌంట్సు ఆఫీసులకు సంబంధించిన అక్కౌంటెంట్లకు, అక్కౌంట్సు గుమస్తాలకు శిక్షణ ఇవ్వబడుతున్నది. ఇటువంటిది ఆంధ్ర ప్రాంతానికి లేదు. ఇందు నిమిత్తమై గుంటూరులో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఉన్నది

ఈ మార్పులకు , అక్కౌంట్సు సిబ్బంది ఏర్పాట్లకు అయ్యే అదనపు ఖర్చు కోసం పై ఏడాది బడ్జెట్టులో రూ. 2.26 లక్షల మొత్తం కేటాయించబడింది.

## రోడ్డు రవాణా కార్పొరేషన్

1958 జనవరి 11వ తేదీన ఒక రోడ్డు రవాణా కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది. ప్రారంభంలో యీ కార్పొరేషన్ తెలంగాణాలోని రోడ్డు రవాణా సంస్థను తన ఆధ్వర్యంలోకి తీసికొని , 1958

*Presentation of Budget for the year 1958-59.*

ఏప్రిల్‌నుండి కృష్ణా జిల్లాలో తన కార్య కలాపాలను వ్యాపింపచేయాలని ఆలోచిస్తున్నది. దీని కాపిటల్ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంచే పూర్తిగా ఏర్పాటు చేయబడింది. కేంద్ర ప్రభుత్వందాని యీ కాపిటల్‌లో 25 శాతం రైల్వే నిధులనుండి యివ్వడానికి తన అనుమతిని తెలిపారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షుడు గాను, మరి నలుగురు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, యిద్దరు కేంద్ర ప్రభుత్వ నామినీలు, యిద్దరు అనధికారులు కూడిన ఒక స్వతంత్ర బోర్డు యీ కార్పొరేషన్‌ను నిర్వహిస్తుంది.

పరిపాలనకు సంబంధించిన పై మార్పులతోనూ, కేంద్ర ప్రభుత్వమునుండి ఋణ సహాయంతోను, యీ కార్పొరేషన్ రాష్ట్రమంతటను సమర్థవంతమైన రోడ్డు రవాణా వ్యవస్థను ఏర్పాటు కలిగించగల స్థితిలో ఉండగలదని ఆశించబడుతున్నది.

## స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

ఆంధ్ర, హైదరాబాదులలోని రెండు ఫైనాన్షియల్ కార్పొరేషన్ల స్థానే 1956 నవంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది. దీని ఆథరైజ్డు కాపిటల్ రూ. 4 కోట్లు. రూ. 100లు చొప్పున 1,50,000 షేర్ల ద్వారా రూ. 1.50 కోట్లు వసూలైన పైడ్—అప్ కాపిటల్ ఉన్నది. రూ. 70 లక్షల షేర్లు ప్రభుత్వానివి ఉన్నవి. రిజర్వు బ్యాంకు రూ. 20 లక్షలషేర్లు తీసుకొన్నది. మిగతాషేర్లు బ్యాంకులు, జీవిత భీమా సంస్థ, యితర భీమా కంపెనీలు, వ్యక్తులు తీసుకున్నారు.

ఈ కార్పొరేషన్‌ను ఒక బోర్డు నిర్వహిస్తుంది. డైరెక్టర్లు 10 మంది. వీరిలో ముగ్గురిని రాష్ట్ర ప్రభుత్వం 'నామినేట్' చేస్తుంది. రిజర్వు బ్యాంకు ఒకరిని, ఇండియా ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఒకరిని 'నామినేట్' చేస్తాయి. మేనేజింగ్ డైరెక్టరును కూడా రాష్ట్రప్రభుత్వమే 'నామినేట్' చేస్తుంది.

రూ. 10,000ల నుండి రూ. 10 లక్షల దాకా అప్పులు ఇచ్చి చిన్నవియు, మధ్యరకపు పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయటానికిగాను ఈ సంస్థ ఉద్దేశించబడింది. రూ. 10 లక్షలకు మించిన అప్పు దరఖాస్తులను ఇండియా ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ పరిశీలిస్తుంది. రూ. 10,000 లకు తక్కువ వాటిని రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ పరిశీలిస్తుంది.

వివిధ స్కీముల క్రింద రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ మంజూరు చేసే ఋణాల పంపిణీ విషయాలను కూడా ఈ సంస్థ నిర్వహిస్తుంది. స్టేట్ బ్యాంకు ఋణాల పరిశీలన, పంపిణీ విషయాలలో ఈ సంస్థ సహాయ పడుతుంది.

ఈ సంస్థ విధించే వడ్డీ రేటు 6 శాతము. మిగతా కొన్ని ఇట్టి సంస్థల రేట్లతో పోలిస్తే, ఈ రేటు ఏమంత ఎక్కువగాలేదు.

*Presentation of Budget for the year 1958-59.*

1956—57లో ఈ సంస్థ నికర లాభం రూ. 2,29,524లు, పూచీపడ్డ 3½ శాతము కనీసపు డివిడెండ్‌ను కార్పొరేషన్ ఇవ్వగలందులకై రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,95,476లు సబ్‌వెన్షన్‌గా ఇచ్చింది. 1957—58 లో కార్పొరేషన్ మొత్తం లాభం రూ. 6,40,000 లు ఉండవచ్చును. ఆదాయపు పన్ను, చట్టబద్ధ నిల్వనిధులు వగైరాలకు రూ. 4 లక్షలను మినహాయిస్తే, నికర లాభం రూ. 2,40,000లు ఉంటుంది. అంటే ప్రభుత్వం రూ. 2,90,000 లు సబ్‌వెన్షన్‌గా ఇవ్వవలసి వస్తుంది. ఇందుకు అంచనాల్లో తగిన కేటాయింపు చేయబడింది.

కార్పొరేషన్ చేస్తున్న సహాయం ప్రస్తుత పరిశ్రమల అభివృద్ధికి, విస్తరణకు, కొత్త పరిశ్రమలను ప్రారంభించటానికి పూర్తిగా ఉపయోగించబడుచున్నది.

1957 డిసెంబరు నెలాఖరువరకు, కార్పొరేషన్ రూ. 112 లక్షలవరకు ఋణాలను మంజూరు చేసింది. ఇందులో రూ. 45 లక్షల మొత్తం ఈ క్రింది పరిశ్రమలకు ఇవ్వబడింది.

| | పరిశ్రమ | మంజూరైన దరఖాస్తులు | మంజూరైన మొత్తం రూ. లక్షలు | ఇచ్చిన మొత్తం రూ. లక్షలు |
|---|---|---|---|---|
